తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
31 ఆగస్టు 2025
పేజీలు : 08

# కార్మికులే సింగరేణి సంస్థకు బలం

- రక్షణపై ప్రత్యేక శ్రద్ధ, ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి
- సంక్షేమం, అభివృద్ధి, రక్షణే సంస్థ లక్ష్యం
- రక్షణతో కూడిన ఉత్పత్తి ప్రధాన ధ్యేయం
- తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో సింగరేణి అడుగు
- సింగరేణి సి అండ్ ఎండీ ఎన్.బలరాం నాయక్..






**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 31 (జనంసాక్షి):** సింగరేణిలో పని చేస్తున్న కార్మికులే సంస్థకు కొండంత బలమని సింగరేణి సి అండ్ ఎండీ ఎన్.బలరాం నాయక్ అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ఎం.ఎన్.ఆర్ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన 55 వ భద్రత పక్షోత్సవాల బహుమతుల ప్రధానోత్సవానికి సేఫ్టీ డీజీఎంఎస్ ఉజ్వల థా తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్మికులు ఎల్లప్పుడూ పని చేస్తున్న సమయంలో మదిలో రక్షణ ప్రథమం అనే అంశాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. రక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూనే ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సింగరేణిలో కొత్త గనులు రాకపోతే సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారి ప్రమాదంలో పడుతుందన్నారు. సంస్థ మనుగడను కాపాడుకోవాలంటే బొగ్గు గనుల వేలం పాటలో సింగరేణి పాల్గొనాల్సిందేనని స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక సంస్థగా ఉన్నా సింగరేణి ఒరిస్సా రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా అడుగుపెడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. రకరకాల కారణాలతో డిస్మిస్ అయిన కార్మికులను విధుల్లోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలోనే దసరా, దీపావళి బోనస్ లను ప్రకటిస్తామని తెలిపారు.

**అంచెలంచెలుగా అభివృద్ధి:**

1889 వ సంవత్సరంలో ఆవిర్భవించిన సింగరేణి అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ వస్తుందని సేఫ్టీ డీజీఎంఎస్ ఉజ్వల థా అన్నారు. ఉత్పత్తితో పాటు రక్షణపై కూడా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. భూగర్భ గనులు, ఇతర స్థలాలలో కార్మికులు పని చేస్తున్న సమయంలో రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సింగరేణిలో అంతర్గత ఉద్యోగాలను సాధించడానికి ఉద్యోగులు ప్రత్యేక శిక్షణ పొందాలని సలహా ఇచ్చారు. గతంతో పోలిస్తే సింగరేణిలో ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని, రక్షణపై దేశంలో సింగరేణి అగ్రగామిలో నిలిచిందన్నారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన భద్రత పక్షోత్సవాలలో అన్ని గనులు డిపార్ట్మెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆయా డిపార్ట్మెంట్ లకు బహుమతులు అందజేశారు సింగరేణి సి అండ్ ఎండీ బలరాం నాయక్, సేఫ్టీ డీజీఎంఎస్ ఉజ్వల్ థా. అనంతరం సింగరేణిలో ఎనలేని సేవలు అందించిన డైరెక్టర్ తో పాటు ఇతర ఉన్నత అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ హైదరాబాద్ టి.ఆర్ కణ్ణన్, డైరెక్టర్లు సత్యనారాయణ, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, గౌతం పొట్రూ, వెంకన్న, సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్, శ్రీరాంపూర్ జిఎం ఏం.శ్రీనివాస్, గుర్తింపు సంఘం ప్రెసిడెంట్ సీతారామయ్య, ప్రాతినిథ్యం సంఘం ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్, సిఎంఓఏఐ లక్ష్మీపతి గౌడ్, వివిధ ఏరియాల జిఎంలు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



# సీజనల్ వాధ్యుల నిర్మూలనపై నిర్లక్ష్యం

- నిల్వ నీటి పారబోత అంతంతే..
- ప్రతి వారం పక్కా ప్రణాళిక కరువు
- వారానికోసారి వార్డు అంతటా చేపట్టడంలో విఫలం
- ప్రజలకు అవగహన కల్పించడంలో వైఫల్యం

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 31(జనం సాక్షి):** జన నివాసాల్లో నిల్వనీరు రోజుల తరబడి అలాగే ఉండటం కారణంగా ఎక్కడపడితే అక్కడ మురుగు నీరు, చెత్త చెదారం పేరుకుపోవడంతో ప్రాణంతకమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రధానంగా నిల్వనీరు నివాసాల్లో రోజుల తరబడి ఉండటం వల్ల సమస్య మరింత జఠిలమయ్యే అవకాశం ఉంది. నిల్వనీరు పారబోత కార్యక్రమం ఖానాపూర్ మున్సిపాలిటీలో అంతంత మాత్రంగానే కొనసాగుతుందని విమర్శలున్నాయి .

వార్త మెయిన్ 7లో



## చెన్నూర్ ఎస్బీఐ బ్యాంక్ కుంభకోణంలో
# 44 మంది నిందితుల అరెస్టు

- నిందితుల్లో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు
- 25.17 కిలోల బంగారు ఆభరణాలు, రూ.1,61,730 నగదు రికవరీ
- వివరాలు వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝూ



**మంచిర్యాల ప్రతినిధి (జనంసాక్షి) :** చెన్నూర్ ఎస్బీఐ బ్రాంచిలో జరిగిన కుంభకోణం కేసును పోలీసులు ఛేదించారు. ప్రధాన నిందితుడు క్యాషియర్ నరిగె రవీందర్ తో సహా 44 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) బ్యాంక్ లో 25.17 కిలోల బంగారం,ఒక కోటి 10లక్షల రూపాయల నగదు అపహరణ కేసులో ఎస్బీఐ రీజనల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్తా ఫిర్యాదు మేరకు పోలీసు లు నిందితులను పట్టుకున్నారు. ఆదివారం నాడు రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీ అంబర్ కిశోర్ ఝూ నిందితుల వివరాలను వెల్లడించారు. మీడియా ఎదుట ముగ్గురు ప్రధాన నిందితులను ప్రవేశ పెట్టారు.

వార్త మెయిన్ 3లో

# కాసుల వేటలో అధికారి అభాసుపాలు

**అధికారులు తీరు మారేదెప్పుడు**

**బెల్లంపల్లి, ఆగష్టు 30, (జనంసాక్షి) :** కాసుల వేటలో అధికారులు అబాసుపాలు అవుతున్నారు. కక్కుర్తే అధికారులను ప్రజల ముందు చులకన చేస్తుంది. కన్నెపల్లి తహ సీల్దార్ కార్యా లయానికి నాలుగు దశల్లో కం ప్యూటర్, ప్రింటర్ కోసం మంజూరైన నిధుల్లో ఒక కంప్యూటర్, ఒక ప్రింటర్ మాత్రమే కొనుగోలు చేసి నిధులు సొంతానికి వాడుకున్నాడని ఆరోపిస్తూ స్వయంగా నాయబ్ తహసీల్దార్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడం జిల్లాలో సంచలనం సృష్టించింది.

వార్త మెయిన్ 3లో

# ఆదివారం హాస్పిటల్‌కు సెలవు

**రోగులకు అందని వైద్య సేవలు**

వార్త మెయిన్ 3లో

## బాలుడి వైద్యం కోసం ఆర్థికసాయం అందజేత



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** శ్వాసకోశ వ్యాధితో బాధప డుతున్న బాలుడి వైద్యం కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అ యిలి మారుతి ఆదివారం ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 19వ వార్డులోని బానోత్ వీధికి చెం దిన మహమ్మద్ షఫీ కుమారుడు శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నాడు. కా గా వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకోలేని పరిస్థి తిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయ శంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బాధిత బాలుడి ఆరోగ్యం గురిం చి తెలుసుకొని తమ ఫౌండేషన్ నుండి రూ.3వేల రూపాయలు ఆర్థికసాయ ం అందజేశారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఈ నిరుపేద బా లుడి వైద్యానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని మారుతి కోరారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**చిట్యాల ఆగస్టు 31 (జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బీహార్ లో జరిగిన కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఒక బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడిగా ఉండి రాహుల్ గాంధీ, మోదీ తల్లి పై దూర్భష లాడడం సిగ్గుచేట న్నారు. ప్రధాని మోదీని ధైర్యంగా ఎదుర్కోలేక కుటుంబ సభ్యులు పై విమర్శలు చేస్తున్న దమ్ము లేని నాయకుడు రాహుల్ గాంధీ అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రావుల రాకేష్, తీగల జగ్గయ్య, చెక్క నరసయ్య, గుండ సురేష్, గజనాల రవీందర్, సదానందం ,చింతల రాజేందర్, అనుపమ మహేష్, సారంగపాణి, రమేష్, ప్రభాకర్, వల్లాల ప్రవీణ్, పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి పూజ



**పరకాల, ఆగస్టు 31 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని ఆదర్శ నగర్ కాల నీలో విగ్రహ దాత పోరండ్ల సంఘమిత్ర- రాము దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు విఘ్నేశ్వరుడు విశేష పూజలు అందుకున్నాడు. కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో గణపతి హోమం, కుంకుమ పూజ నిర్వహించారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో మండపం ఆవరణ మారుమ్రోగింది. అనంతరం పోరండ్ల నీరజ- సత్యనారాయణ దంపతుల కుమారుడు మణికిరణ్- అక్షయ దంపతుల దాతృత్వంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తకొండ ఆలయం గుప్తనిధుల వేటకు బలైపోతుందా?

- లేక భక్తి శక్తితో కాపాడబడుతుందా?

**భీమదేవరపల్లి ఆగస్టు 31(జనంసాక్షి) :** ఉత్తర తెలంగాణ ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గర్వకారణమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం ఇప్పుడు ఆధ్యాత్మిక ఆందోళనలో పడింది.శతాబ్దాల చరిత్రను మోసిన ఈ ఆలయంలో తాజాగా మండపంలోనే 10 అడుగుల లోతు గుంత తవ్వడం,పక్కనే పలుగు,పార,దోమల కుట్టకుండా వాడిన కాయిల్ డబ్బాలు,మిగిలిపోయిన ఆహారం,కవర్లు కనిపించగానే భక్తుల ను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.ఈ ఘటన వెలుగులోకి రావడంతో స్థానిక గ్రామ స్థులు,భక్తులు,తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొత్తకొండ ఆలయాన్ని కాపాడం డి.అని స్థానిక గ్రామస్థులు,భక్తులు,కేకలు వేస్తున్నారు. ఇది గుప్తనిధుల వేటగా ళ్ల పిచ్చి కావొచ్చు.కానీ, ఆలయ ప్రాంగణంలో ఇంత పెద్ద దుశ్చర్య జరు గుతు న్నా అధికారులు, ఎండోమెంట్ శాఖ, పోలీసులు కళ్ళు మూసుకో వడం మాత్ర ం క్షమించరాని నిర్లక్ష్యంన్ని ప్రజలు ప్రశ్నిగా మారింది. కొత్తకొండ కేవలం ఒక ఆలయం కాదు.అది చరిత్ర, సంస్కృతి, భక్తుల మనోభావాల ప్రతీక. స్వయం భూ శివాలయం,ఏడు కోనేరులు,శతాబ్దాల నాటి కట్టడాలు ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో అనధికార తవ్వకాలు జరగడం మన వారసత్వాన్ని దోచుకుపో యే నేరం. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రహదారి నిర్మాణం, అభివృ ద్ధి పనులు జరుగుతున్నా అదే సమయంలో గుప్తనిధుల వేట గాళ్లు స్వేచ్ఛగా



పాడుచేయడం అధికారులు ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో చూపి స్తోంది.

- ప్రశ్న ఇదే - ఆలయాన్ని కాపాడే శక్తి ఎవరిది?
- ఎండోమెంట్ శాఖదా?
- స్థానిక పోలీసులదా?
- లేక భక్తుల ఆవేదనలదా?
- భక్తుల విన్నపం..

కొత్తకొండ ఆలయానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి. గుంత తవ్వినని గుర్తి ంచి కఠిన చర్యలు తీసుకోవాలి. ఆలయ గౌరవాన్ని కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి. భక్తుల విన్నపం ఒక్కటే కొత్తకొండ గుడి కాపాడండి లేకపోతే బంగారు వేటగాళ్ల చేతిలో ఈ చారిత్రక క్షేత్రం నశించి పోతుంది.

# ఏకపక్ష నిర్ణయంతో వేసిన నూతన కమిటీ చెల్లదు

- హరికృష్ణ
- రేపు జరిగే అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలి

**మంగపేట సెప్టెంబర్ 01(జనంసాక్షి):** నూతన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ముందస్తు సమాచారం ఇవ్వకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన, సిద్ధాంతాలకు విరుద్ధంగా ఏకపక్ష నిర్ణయంతో ఏర్పాటు చేసిన నూతన అంబే ద్కర్ యువజన సంఘం కమిటీ చెల్లదు అని ఈనెల రెండో తారీఖున మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నూతన కమిటీని అన్ని వర్గాల నుండి ఎన్నుకోనున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి బసారికానీ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మండల కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిం దని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సంఘం మండల వ్యవ స్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి సమ్మయ్య, గంగర్ల రాజారత్నం, పల్లికొండ యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం రద్దు చేయబడిన అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులకు ఇటువంటి ముందస్తు సమాచారం లేకుండా మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుని హోదాలో నక్క భిక్షపతి కమిటీ వేయడం సరైన పద్ధతి కాదని అట్టి నూతన కమిటీ చెల్లదని వారన్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన నూతన కమిటీ విషయంలో మండల కమిటీ, గ్రామస్థాయి కమిటీలు పూర్తిగా వ్యతిరేకిం



చడం జరుగుతుందని ఈనెల 02 తారీఖున రిజిస్టర్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్య అతిథిగా, అలాగే ములు గు జిల్లా సీనియర్ నాయకులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, మురుకుట్ల నరేందర్, మాజీ ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ జిల్లా సభ్యులు రాజమళ్ళ సుకుమార్, జిల్లా కోశాధికారి ఎల్ల నరేష్ ల ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, మహిళ, విద్యార్థి, ఉద్యోగుల సమక్షంలో నూతన అంబేద్కర్ సంఘం కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కమిటీ ఎన్నికకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని బసారికానీ హరికృష్ణ కోరా రు. కార్యక్రమంలో ఎంపెల్లి వీరాస్వామి, బసరికాని నాగరాజు, మెడిద సతీష్, మైప లాలయ్య, పుల్లూరి తిరుపతి, బోడ పుల్లయ్య, బోడ బొర్రయ్య, దాసరి ఎల్లయ్య, బూర్గుల సతీష్, గాంధీర్ల నర్సింహారావు, యాదగిరి పాల్గొన్నారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఆగస్టు 31, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌ రస్తా వద్ద ఆదివారం అ మ్మఒడి ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టారు. ఈసం దర్భంగా అమ్మఒడి అన్న దాత ప్రాజెక్ట్ వ్యవస్థా పకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 346వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచామన్నారు. నేటి కార్యక్రమం సల్ల రాజయ్య 21వ వర్ధంతి సందర్భంగా కొడుకులు - కోడళ్ళు సల్ల వసంత - రమేష్, సల్ల నరేష్ - వైష్ణవి, మనుమలు, మనుమరాళ్లు నివాస్, నివృత్, సమన్వి, ప్రహాన్వ పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, సిద్దమల్ల రఘు, జంజర్ల దినేష్ కుమార్, యండి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, ఎండీ ముస్తఫా పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం



**రాయపర్తి,ఆగస్టు 31(జనంసాక్షి):** రాయపర్తి మండలంలోని గట్టికల్ గ్రామంలో మణికంఠ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రు ల ఉత్సవాలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు జాటోత్ హమ్య నాయక్ హాజరై ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు గణపతికి ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో చెవ్వు కాశీనాథం ,నరసింహుల రామ్మూర్తి,చెవు వెంకన్న, బొమ్మెర కృష్ణ,నంచర్ల లక్ష్మణ్,మెరుగు సత్యనారాయణ,నరసింహుల కృష్ణ,నర సింహుల మురళి,నంచర్ల మురళి, నరసింహుల ముఖేష్ పాల్గొన్నారు.

# బాయిజమ్మ గణేష్ మండపం వద్ద మహా అన్నదానం



**బెల్లంపల్లి, ఆగస్టు 31, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరిల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రస్టు ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి విభిన్నమైన వివిధ ప్రసాదాలను సమర్పించారు. ఈ సందర్భంగా బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే నవరాత్రి ఉత్సవాలలో ఒకరోజు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ సేవకులు, సాయి భక్తులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ నాయకులు, కాంపెల్లి కవిత రాజం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రొడ్డ శారద, కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు రామగిరి మహేష్, గద్దల కుమార్, కడపక శంకర్ , సిరికొండ మహేందర్, మాల సంఘం రాష్ట్ర నాయకులు కుంభాల రాజేష్, ఇతర పట్టణ ప్రముఖ నాయకులు, దక్షిణ మధ్య రైల్వే బెల్లంపల్లి రైల్వే ఏ ఎస్సై మోహన్ రాథోడ్, టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్, రైల్వే అధికారులు, సిబ్బంది, బీసీ సంఘం నాయకులు కొదిరిపాక సత్యనారాయణ సేవకులు, భక్తులు, రాజకీయ ప్రముఖులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు. ట్రస్ట్ వారు దాతలకు, పోలీసు సిబ్బందికి, ప్రభుత్వ ఎలక్ట్రికల్స్ సిబ్బందికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, సేవకులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949 041595 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# పివి రంగారావు గురుకుల హాస్టల్ ప్రిన్సిపాల్‌పై తల్లిదండ్రుల ఆగ్రహం



**భీమదేవరపల్లి:ఆగస్టు31(జనం సాక్షి**హనుమకొండ జిల్లా భీమ దేవరపల్లి మండలంలోని పివి స్వయగ్రామం వంగరలో ఉన్న పివి రంగారావు గురుకుల హాస్టల్ వద్ద ఆదివారం ఉదయం ఉద్రిక్త వాతావరణం నెలకొంది.నియమాల ప్రకారం ప్రతి ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్‌లోకి వెళ్లి తమ పిల్లలను కలుసు కోవడం, వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం, భోజనం పెట్టడం, పండ్లు అందించడం జరుగుతుం టుంది.అయితే ఈసారి తల్లిదండ్రుల పీడనకూ, వేడికీ హాస్టల్ ప్రిన్సిపాల్ కనికరించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఉదయం 11 గంటల నుంచి తల్లిదండ్రులు మా పిల్లలను ఒక్కసారి చూపించండి" అంటూ వేడుకున్నా, ప్రిన్సిపాల్ గేటు తీయకుండా నాలుగు గంటల వరకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తల్లిదండ్రులు ఆరోపించారు.దాంతో తల్లిదండ్రులు గేటు పైకెక్కి పిల్లలను చూడాల్సిన దుస్థితి నెలకొంది.మా పిల్లలు లోపల ఎలాంటి చిత్రహింసలు అనుభవిస్తున్నారో తెలీదు.ప్రిన్సిపాల్ ప్రవర్తన అసహనానికి గురిచేస్తోంది.ఇలాంటి ప్రిన్సిపాల్ మాకు వద్దు అంటూ కన్నీళ్లు మున్నీళ్లు పెడుతూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమవగా, అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదెక్కడి న్యాయం రా దేవుడా అంటూ రోదిస్తున్నారు. సార్ నమస్తే ఫైనల్

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజం

## జాన్సన్ నాయక్

**ఖానాపూర్ ఆగస్టు 31 (జనం సాక్షి)**ప్రభుత్వ ఉద్యోగం పొందిన నాడే ఉద్యోగ విరమణ తేదీ ఖరారు చేయబడుతుందని ఉద్యోగ విరమణ ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి సహజమేనని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్ ప్లాజాలో నిర్వహించిన తోట భీమేష్ ఇందిర పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇందిర మూడు దశాబ్దాల పైచిలుకు జీవితాన్ని ప్రభుత్వ ఉద్యోగంలోనే వైద్య వృత్తిలో ప్రజా సేవలో గడిపారని ప్రశంసించారు. ఎందరికో సేవలందించి పదవి విరమణ పొందుతున్న ఇందిర ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే భీమేశ్వర్ ఇందిర దంపతుల కుమారుడు తోట సుమిత్ స్థాపించిన జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మ పదవి విరమణ మహోత్సవాన్ని పురస్కరించుకొని మునిసిపల్ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమేశ్వర్ ఇందిర కుటుంబ సభ్యులతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు పాల్గొని ఇందిర సేవలను కొనియాడారు.



# గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**పెద్దవంగర ఆగష్టు 31(జనం సాక్షి )** మహా అన్నదానం కార్యక్రమం ఆదివారం మండల కేంద్రంలో ఆర్ సి తండా ఎక్స్ రోడ్ వద్ద గణపతి నవరాత్రి ఉత్సాహాలు గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాం రాబోయే రోజుల్లో అద్భుతముగా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడ్ల సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎదునూరి రామచంద్రు,సంపత్,మద్ది పెద్ది యాకయ్య, శోభన్, లక్ష్మణ్, యాకయ్య, మురళి, రాము,రాయరాపు రాజు, రామ్మూర్తి, బిక్షం,వినయ్,అనపురం చంద్రమౌళి, కుక్కల వీరన్న, ముకేష్,సన్నీ, తులసి రితిక్, రిషి,బబ్బులు, చేరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రామాలయం లో విఘ్నేశ్వరస్వామి అన్న ప్రసాద వితరణ



**మరిపెడ ఆగస్టు 31 జనం సాక్షి**మరిపెడ మండల కేంద్రంలోని రామాలయం లో ఘనంగా విఘ్నేశ్వర స్వామి నవరాత్రులలో భాగంగా అన్నప్రసాద వితరణ నిర్వహిం చారు. మచ్చ సోమయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఐనా మచ్చ వెంకట నరసయ్య, మచ్చ శ్రీనివాసరావు పద్మావతి దంపతులు, వారి కుమారుడు హర్షవర్ధన్, వైష్ణవి దంపతులు, మచ్చ శంకర్,మచ్చ నాగేశ్వరరావు,రామాలయం లో ఏర్పాటు చేసిన వినాయకు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లు పాల్గొని 5 వ రోజు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ అన్న పసాద వితరణ కార్యక్రమంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విగ్నేశ్వరుడు ఆశీస్సులు ఎప్పటికీ ప్రజలకు ఉండాలని అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవ సందర్భంగా పేదవాడి కడుపు నింపే ప్రయత్నం చేయడానికి ఈ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టమని అన్నారు. ప్రతి ఒక్కరి ఆశీస్సులు ఎప్పటికీ మాపై చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సేవా కార్యక్రమాలు నిరంతరం చేపట్టడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటమనీ తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పువ్వాడ నర్సయ్య,శ్రీనివాస్,దిలీప్, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయపర్తి,ఆగస్టు 31(జనంసాక్షి):**మండలంలోని మైలారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహిం చారు.ఆనాటి సంఘటనలో,మధురానుభూతులు,విద్యార్థులతో ఉపాధ్యాయులకు, ఉపాధ్యా యులకు విద్యార్థులతో ఉన్న అనుబంధం గుర్తు చేసుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యా యులకు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఆనాటి ప్రధానోపాధ్యాయురాలు విజయ భద్రయ్య,రావుల భాస్కర్ రావు,తండా ప్రభాకర్,సోమయ్య,విజయలక్ష్మి,తిరునాగారి నిర్మల,మారం రోజా రాణి,మీనా కుమారి,ఉప్పలయ్య,జివిఆర్,విద్యార్థుల కోలా రాజు,కొమ్ము ప్రభాకర్,ఎండి రహీం,బోయిని సంపత్,బాధ అశోక్,పోతార్ల సుధాకర్,నాయిని శ్రీను,సుమన్, చిర్రా అశోక్,టి సరిత,స్వప్న,భవాని,స్వాతి,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో సందడిగా మారిన మల్లూరు క్షేత్రం



**మంగపేట, సెప్టెంబర్ 01 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంకు భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో సందడిగా మారింది. స్వామివారిని దర్శించుకోవడం కొరకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో వచ్చారు. భక్తులు ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామిని, పంచముఖాంజనేయ స్వామిని, రమ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయంభుగా వెలసి విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాటకు ప్రదానార్చకుడు ముక్కామల రాజశేఖరశర్మ, ఆలయ అర్చకులు పవన్ కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ లు తిలా తైలాబిషేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు, గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనం గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో మహేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, పుల్లయ్య లు పాల్గొన్నారు.

## గణపతిని దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గంగుల మనోరంజన్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 31 (జనంసాక్షి) :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కొత్తపెల్లిలో బస్టాండ్ వద్ద చైతన్యయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కుడు గంగుల మనోరంజన్ రెడ్డి ఆదివారం రోజున ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడి మండపం నందు మహాగణపతికి చందా రూపంలో 5116 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడి పంటలతో అభివృద్ధి చెందాలని వినాయకుని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండప సభ్యులు మరబోయిన దశరథ, ముక్కెర యకరాజు, చెవుల రాకేష్,బూరు ప్రవీణ్,పులిగిల్ల రవీందర్ బాబు, బూరు శేఖర్, మారబోయిన యాకరా జు, రొయ్యల సంపత్, వెలకంటి మహేష్, వడ్లకొండ రమేష్, మరబోయిన రమేష్,గట్టు కిషోర్, బూర్ మధు కర్, బూర్ గణేష్, రంగు రమేష్,గట్టు అశోక్, చల్లోజు రామచంద్ర చారి,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పలు వార్డులలో పాల్గొన్న

- టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట ఆగస్టు 31 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలోని 19వ (సరోజినీ దేవి రోడ్డు)వార్డు, 14వ వార్డు,20వ వార్డు, 23వ వార్డు,24వ వార్డు దగ్గర వినాయక మండపల వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా విచ్చేసిన టిపి సిసిస్సభ్యులు పెండెం రామానంద్ గణనాధున్ని దర్శిం చుకొ ని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సం పేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, దేవేండ్ల రాంబాబు,గుంటి ప్రకాష్, బాణాల శ్రీను, కోల వెంకటేశ్వర్లు, కోల చరణ్, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, యూత్ నాయకులు మైదం రాకేష్, పులుగుల మాధవరెడ్డి, వార్డు సభ్యులు, మహిళా నాయకులు ,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు



**బెల్లంపల్లి, ఆగస్టు 31, (జనం సాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో ఆది వారం బీజేపీ, కాంగ్రెస్ నాయకు రాళ్లను ముందస్తు అరెస్టు చేశా రు. నరేంద్ర మోడీ తల్లి హీరా బీన్ పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేసినందున రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం చేపట్టాల్సి ఉండగా ఆ కార్యక్రమం చేయకుండా ముందస్తుగా బీజేపీ బెల్లంపల్లి పట్టణధ్యక్షురాలు దార కళ్యాణిని ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసినా నిరసన తెలపకుండా అడ్డుకో వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె అన్నారు. కాగా హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయం ముట్టడికి బయలు దేరనున్న కాంగ్రెస్ నాయకురాలు రొడ్డ శారదను బెల్లంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని హౌస్ అరెస్టు చేశారు.

# సైకిల్ తొక్కుదాం - ఆరోగ్యాన్ని పెంపొందించుకుందాం

- కోడి మాల శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి





**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 31(జనంసాక్షి):** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "ఆరోగ్యవంతమైన దేశం కోసం ఆరోగ్యవంతమైన యువత" అనే అంశంతో కళాశాల నుండి పోచమ్మ మైదాన్ ,ఎంజిఎం సర్కిల్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ యువజన శాఖ ఆదేశాల మేరకు ఆరోగ్యవంతమైన భారతదేశం కోసం ఆరోగ్యవంతమైన యువత నినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించబడుతుంది దీని యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ రోజు కనీసం 30 నిమిషాలు లేదా రెండు నుంచి ఐదు కిలోమీటర్ల వరకు సైకిల్ తొక్కినచో ఆరో గ్యంగా ఉంటారని ఎన్నో అధ్యయనాలు, వైద్యుల సలహా మరియు గణాంకాలు తెలియజేస్తున్నాయని దీనివల్ల రూపాయి ఖర్చు లేకుండా 100%ఆరోగ్యంతో పాటు ఆరోగ్యవంతమైన కలుషిత రైత వాతావరణం లభిస్తుందని, ఎన్నో ట్రాఫిక్ ఇబ్బందులు ,పొల్యూషన్ తగ్గుతుందని మరియు సేవ్ ఆయిల్ తో ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఇది దోహదపడుతుందని తెలియజేస్తూ వాలంటీర్లు సైకిల్ తో ఆరోగ్యం అనే నినాదాలు చేస్తూ "జీరో ఖర్చు""- "జీరో పొల్యూషన్" , "100% ఆరోగ్యం" లభిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు దేవి శ్రీ ప్రసాద్, .క్రాంతి, .సాకేత్ ,సాయి హర్షిత్, అర్జున్ కార్తికేయ, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం వార్షికోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ గుండు చందన
- నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక
- అధ్యక్షులుగా గుండు పూర్ణచందర్

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 31(జనంసాక్షి):** ఆర్థికంగా పరస్పరం సహకరించుకోవడానికి పరపతి సంఘాలు ఎంతో ఉపయోగపడతాయని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం అభివృద్ధి కొరకు సంఘ కార్యవర్గంతో పాటు సభ్యులందరూ సహకరిం చుకోవాలని కోరారు.ఆదివారం రోజున రంగసాయిపేటలోని కాంక్ష కన్వెన్షన్ హాల్ నందు పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం 24వ వార్షికోత్సవం, 12వ మహాసభ సంఘం అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగినది. ఈ వార్షికోత్సవ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించడం అయినది. అనంతరం పరపతి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా రెండవసారి అధ్యక్షులుగా ఎన్నికైన గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ 2001 సంవత్సరంలో రంగసాయిపేట, శంభునిపేటలో ఉన్న పద్మశా లీలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఆనాడు ఉన్న పెద్దలు కీ.శే. బిట్ల వెంకటయ్య, కీ.శే. కేదాసి ఉప్పలయ్య, కీ.శే. చింతల రాజయ్య, ఆడేపు వెంకటస్వామిలు ఈ పరపతి సంఘాన్ని స్థాపించారని అన్నారు. వారి ఆశయాల ను ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీతో పాటు సభ్యులందరిపై ఉందని అన్నారు.పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం, రంగసాయిపేట, శంభునీపేట నూతన కార్యవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఆడెపు వెంకటస్వామి, అధ్యక్షులుగా గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శిగా పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కోశాధికారిగా



దేవులపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా గుండు శ్రీరంగం, పసుపునుటి కోటేశ్వర్, సహాయ కార్యదర్శులుగా కోమాకుల పూర్ణకుమార్, దేవులపల్లి సత్యనారాయణ, వలుపదాసు రాజశేఖర్, వనం వేణు, అనుమాండ్ల ఉపేందర్, పలుపదాసు కృష్ణ, గుండు మోహన్, దేవులపల్లి శ్రీనాథ్, ఆర్గనైజర్లుగా చిమ్మని చంద్రమౌళి, దేవులపల్లి రవీందర్, కందగట్ల శ్రీరాములు, చిమ్మని పెద్దిరాజు, సహాయ కోశాధికారులుగా అనుమాండ్ల రమేష్, బూర రవీందర్, గుండు సురేష్, కార్యవర్గ సభ్యులుగా గుండు సదానందం, గుండు సత్యనారాయణ, పరికిపండ్ల రమేష్, పరిమళ గౌరమ్మ, బలబద్ర నిర్మల, దేవులపల్లి శ్రీకాంత్, కూరపాటి సమ్మయ్య, వనం శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఎన్నికల అధికా రులుగా పసుపునుటి కోటేశ్వర్, దేవులపల్లి దయాకర్ లు వ్యవహరించినారు.

## దళిత మహిళా రైతుకు అధికారులు న్యాయం చేయాలి

- ప్రజాసంఘాల విజ్ఞప్తి



**పర్వతగిరి ఆగస్టు 31(జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన దళిత మహిళా రైతు చీదురు వెంకటమ్మ కు తనకున్న వ్యవసాయ భూమిలో నాటు వేసుకోగా ఇట్టి నాటును ట్రాక్టర్ తో చెడగొట్టిన పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన.వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళిత మహిళ రైతుకు న్యాయం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి కార్యదర్శి వల్లందాస్ కుమార్ స్థానిక రెవెన్యూ పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజున దళిత మహిళా రైతు చీదురు వెంకటమ్మ తో కలిసి చెడగొట్టిన పొలం నాటును పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 731/3 లో మూడు ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి దళిత మహిళ రైతుకు వారసత్వం గా ప్రకారంగా వస్తుందని వారు వివరించారు సంబంధిత స్థానిక రెవెన్యూ పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి దళిత మహిళ రైతుకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దళిత మహిళా రైతు చిదురు వెంకటమ్మ పాల్గొనడం జరిగింది.

## బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**గణపురం, ఆగస్టు 31(జనంసాక్షి):** ఇటీవల బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధానినరేంద్ర మోదీ తల్లి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం గణపురం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శులు చేలుమళ్ళ ప్రవీణ్ కుమార్ బనగాని రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించగా.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, బొద్దుల మొగిలి, దుగ్గిశెట్టి పున్నంచందర్, బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, మండల ఉప అధ్యక్షులు మాదాసు మొగిలి గౌడ్, భూక్యా హరిలాల్, నాయకులు మండల రాజు, బిల్లా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయవృత్తి కత్తి మీద సాము లాంటిది

- సామాజిక వేత్త డాక్టర్ నీలం సంపత్

**లక్షెట్టిపేట,ఆగష్టు31 (జనంసాక్షి):** సమాజంలో పాత్రికేయవృత్తి కత్తి మీద సాము లాంటిదని ప్రముఖ సామాజిక వేత్త, రోడ్డు భద్రత సలహాదారు, ప్రముఖ పత్రికల ఎడిటోరియల్ వ్యాసకర్త డాక్టర్ నీలం సంపత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో ' సమాజంలో మీడియా పాత్ర' అనే అంశంపై జర్నలిస్ట్ లకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెతికి,ఆలోచించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని వివరించారు.జర్నలిస్ట్ లు భయం లేకుండా ఎలాంటి సంకోచం లేకుండా వార్తలు రాయాలని సూచించారు. వృత్తి ధర్మాన్ని నిర్వహించే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పాలకులను, ప్రతిపక్షాలను ప్రజల మేలు కోసమే పని చేసేలా జర్నలిస్ట్ ల వార్తలు ఉండాలన్నారు. బెదిరింపులకు భయపడకుండా ప్రజల కోసం మీడియా నిలబడాలన్నారు. ఎన్నో మంది ఎన్నో రకాలుగా త్యాగం చేస్తేనే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని పలు ఉదాహరణలతో వివరించారు. మీడియా అనేది సామాజిక బాధ్యతలో భాగమని, సమాజాభివృద్ధి కోసం మీడియాకు




భారత రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ ప్రత్యేక స్థానాన్ని కల్పించారని గుర్తు చేశారు.అంతకుముందు డాక్టర్ నీలం సంపత్ ను జర్నలిస్ట్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి చీకటి తిరుపతి,ట్రెజరర్ సందీప్ కుమార్, పాత్రికేయులు లక్ష్మీ రాజం,అత్తె సుధాకర్, నంది తిరుపతి,గణవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జ్ మరమ్మతులకు ఉదారత చాటుకున్న డీఎస్ మెగా మార్ట్



**ఖానాపూర్ రూరల్ 31 ఆగష్టు (జనంసాక్షి):** ఖానాపూర్ మండలం లోని భాధనకుర్తి బ్రిడ్జ్ కు ఇరువైపులా ఉన్నట్టు వంటి రక్షణ గోడ గత కొంత కాలంగా ఒక్క పక్కకు ఉన్నట్టు వంటి రక్షణ గోడ కూలి పోయింది ఇదే విషయాన్ని తెలుసుకున్న ఖానాపూర్ డిఎస్ మెగా మార్ట్ నిర్వాహకులు గాండ్ల శ్రీనివాస్,శ్రీధర్,దేవేందర్,దాస్,వినీష్ లు కలిసి ఇనుప తో చేసిన రాడ్ల తో ఎక్కడైతే కూలి పోయిందో అక్కడ ఇనుప రాడ్ల తో చేసిన రక్షణ కవచాన్ని నిర్మించారు.ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ పట్టణ వాసులు, భాధనకుర్తి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా గంధమల్ల స్టాలిన్



**బచ్చన్నపేట ఆగష్టు 31 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా మండల కేంద్రానికి చెందిన గంధమల్ల స్టాలిన్ ను నియమించగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి పార్టీ నాయకుల తో కలిసి స్టాలిన్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం నియామకమైన స్టాలిన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సోషల్ మీడియా ద్వారా గట్టి సమాధానాన్ని ఇస్తానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకై పనిచేస్తానని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్ల సందీప్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నీల రమేష్, యువ నాయకులు అఖిల్ మాల,బొట్టు సుధాకర్,పొన్నం శ్రీకాంత్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాలీని ఢీకొని యువకునికి గాయాలు



**పెద్దవంగర ఆగష్టు 31(జనంసాక్షి):** అశోక్ లైలాండ్ ట్రాలీ, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా లోని పెద్ద వంగర మండలంలో ఆదివారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నలగొండ జిల్లా ఐటిపాముల గ్రామానికి చెందిన నూనె తరుణ్ (22) తన ద్విచక్ర వాహనంపై సొంత పనుల నిమిత్తం తొర్రూరు నుంచి ఇంటికి వెళుతున్న క్రమంలో పెద్దవంగర మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ బంక్ సమీపంలో తిరుమలగిరి వైపు వెళు_న్న అశోక్ లైలాండ్ ట్రాలీ అదుపుతప్పి వెనక నుంచి ఒకదానికొకటి ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనదారుడు తరుణ్ తలకు బలమైన గాయం కావడంతో గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం తొర్రూర్ లోని ఆసుపత్రికి తరలించారు. ట్రాలీ తో డ్రైవర్ పరారీలో ఉన్నాడు. దీనిపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## గంజాయి పట్టుకున్న కొయ్యూరు పోలీసులు



**మల్హర్, ఆగష్టు 31(జనంసాక్షి):** కొయ్యూరు పోలీసులు ఎస్ఐ 2 రాజన్ ఆధ్వర్యంలో గంజాయి పట్టుకున్నారు. కొయ్యూరు పోలీస్ లు తెలిపిన కథనం ప్రకారం భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలం లోని జంగడి పల్లి వద్ద టివిఎస్ అపాచి,బజాజ్ పలసర్ ఆర్ఎస్ 200 బైకులను తనిఖీ చేయగా 3.335కేజీల గంజాయి,రెండు మొబైల్స్ సిజ్ చేశాము కొయ్యూరు పోలీసులు తెలిపారు.గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని నమోదు చేశామని పోలీస్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐనాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ నరేష్,ఎస్ఐ 2 రాజన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లారెడ్డి సేవలు మరువలేనివి

– డిటిడి జనార్ధన్

**లక్షెట్టిపేట ఆగష్టు 31 (జనంసాక్షి):** లక్షెట్టిపేట ప్రభుత్వ గిరిజన సంక్షేను ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో గత ముప్పై నాలుగు సంవత్సరాలుగా పని చేసిన పంచిక మల్లారెడ్డి పదవి విరమణ మహోత్సవానికి డిటిడి జనార్ధన్ ముఖ్య అతిధిగా విచ్చేసి మల్లారెడ్డి సేవలను కొనియాడారు . వారి సేవలు మరువలేనిగాని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఏటూరు నాగారం పోచం మాట్లాడుతూ వారి సేవలను కొనియాడవారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లిలోని గిరిజన సంక్షేమ అధికారులు ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు, రాజకీయప్రముఖులు, విద్యార్థి సంఘనాయకులు, 4వ తరగతి సిబ్బంది పాఠశాల లక్షెట్టిపేట పాఠశాల సిబ్బంది మల్లారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో . పాఠశాల రంగు సత్యనారాయణ, స్పోర్ట్స్ ఆఫీ సర్ బండ జీవరత్నం, ఉపాధాములు మడావి శంకర్, ఎ.రఘు-నాథం మహిళా ఉపాధ్యాయినులు పాల్గొని కార్య క్రమమును విజయ వంతం చేసినారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఫిర్యాదు

**ఖానాపూర్ టౌన్ ఆగష్టు 31 (జనంసాక్షి):** ఇటీవల ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న రాహుల్ గాంధీ పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాహుల్ గైక్వాడ్ గారికి ఖానాపూర్ మండల మరియు పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేం దర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, జిల్లా నాయకులు నాయిని సంతోష్, మదిరే శ్రీనివాస్, చిలుకూరి తిరిమల గిరి, ఇనుముల స్వామి,మండల నాయకులు పొల్సాని అనీల్ రావు, ఎనగందుల నారాయణ, కంతి లింబాద్రి, కొండవేణి రమేష్, పుప్పాల పవన్,కాలేరి రాజేందర్,జెట్టి చిన్న రాజన్న, పన్నెల సురేష్, పంజాల శివ, రాజేందర్, నర్సయ్య, నాయకులు ఉన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి వేరు చేయాలని చూస్తే ఊరుకోం



**స్టేషన్ ఘన్పూర్, ఆగష్టు 31 (జనంసాక్షి) :** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి వేరు చేయాలని చూస్తే ఊరుకోమని, ఆదివాసులను గిరిజనులను వేరుచే యాలని చూస్తే ఊరుకునేది లేదని, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు, మాజీ సర్పంచ్ బానోత్ రూప్లా నాయక్ అన్నారు. చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బానోత్ రూప్లా నాయక్ మాట్లాడుతూ ఆదివాసులను- లంబాడాలు అన్నదమ్ముల ఉండేమాకు చిచ్చు పెట్టాల నుకుంటున్న తెల్లం వెంకట్రావు,సోయం బాబురావు తీరు మార్చుకోవాలని,లేనియెడల గిరిజనులు, బంజా రాలు లక్షలాది మందితో మీ ఇంటిని ముట్టడిస్తామని అన్నారు.లంబాడీలను,ఎస్టీ జాబితాలోనుండి తొలగిం చాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాపురావు చర్యలను లంబాడీల మీద చేస్తున్న కుట్రలుగా పరిగణిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 60 లక్షలమంది లంబాడీల మనోభావాలు దెబ్బతీయడమే పనిగా,లంబాడీల మీద చేస్తున్న కుట్రలను ధీటుగా ఎదుర్కుంటామన్నారు. మా హక్కులను మేము కాపాడు కుం టాం అన్నారు.ఈ సమావేశాలను గిరిజన సంఘనాయకులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

- పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, ఆగష్టు 31 (జనంసాక్షి) :** సిపిఎస్ అంతం, పిఆర్టియు పంతం అంటూ సెప్టెంబర్ ఒకటో తేదీ నేడు ఛలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఆర్టియు స్టేషన్ ఘన పూర్ మండల శాఖ అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం కూడ సిపిఎస్ రద్దు చేస్తా అనీ తన మేనిఫెస్టోలో కూడా హామీ ఇవ్వ డం జరిగిందని అనివార్య పరిస్థితుల్లో ఉపాధ్యాయులు పోరు బాట పట్టా ల్సిన అవసరమని సిపిఎస్ అంతం పిఆర్టియు పంతం అనే నినాద ంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అధ్య క్షుడు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లగం దామోదర్ రెడ్డి పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిం దన్నారు. మండలంలోని సిపిఎస్ ఉపాధ్యాయు లు అంతా పెద్ద ఎత్తున తరలి రావాలని గీరెడ్డి ప్రమోద్ రెడ్డి తెలిపారు. నలుపు రంగు చొక్క, ప్యాంటు, మహిళ ఉపాధ్యాయులు నలుపు రంగు చీర ధరించి రావాలని తెలిపారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి వంగ రఘు, పిట్టల వెంకటేశ్వర్లు, వి.మురళి, కె.ప్రకాష్, ఎ.భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం



**పెద్దవంగర ఆగష్టు 31(జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుటుంబాన్ని జోలికి వస్తే ఊరుకునేది లేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎక్స్ రోడ్డు వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు కట్టొజు భాస్కర చారి ఆధ్వర్యంలో రాహుల్ కాన్ దిష్టిబొమ్మ దహనం తరువాత రంగు రాము.మాట్లాడుతూ.. ప్రధానమంత్రి తల్లి పై రాహుల్ గాంధీ అనుచిత వాక్యాలు కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే నరేంద్ర మోడీ కి రాహుల్ కాన్ క్షమాపణ కోరాలని ఇలాంటి అనుచిత వ్యాఖ్యలను చేయడం వల్ల అస్తిత్వాన్ని కోల్పోతారని రాహుల్ కాన్ ముందు తన అసిస్తం గురించి తెలుసుకొని ఇతరులను దూషించాలని తనపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడు ముఖేష్ గౌడ్, కార్యదర్శి చట్టు సుధాకర్, శ్యామ్, బూత్ అధ్యక్షులు రాపోల అన్వేష్, ప్రశాంత్,కుమార్, శ్రీకాంత్,రాకష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే గిరిజన కులాల మధ్య చిచ్చు

### సేవాలాల్ సేన రాష్ట్ర నేత రవి నాయక్




**మహబూబాబాద్ ప్రతినిధి, బయ్యారం, ఆగస్టు31 (జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర సీనియర్ నాయకులు భూక్య రవి నాయక్ పాల్గొని మాట్లాడు తూఇటీవల ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే అంశంపై సుప్రీంకోర్టులో మాజీ ఎంపీ సోయం బాబూరావు ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు లు పిటిషన్ దాఖలు చేశారని తెలంగాణ రాష్ట్రంలో గిరిజన లంబాడి ఆదివాసి బిడ్డలు కలిసి మెలిసి సంతోషంగా జీవిస్తున్న క్రమంలో కొందరు రాజకీయ లబ్ధికోసం రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో అశాంతిని కలిగే విధంగా చేసే ప్రయత్నం మానుకోవాలని ఎవరైతే ప్రజా ప్రతినిధిగా ఉంటూ పిటిషన్ దాఖలు చేసిన వారికి సేవాలాల్ సేనగా సూచిస్తున్నాము ఎస్టీ జాబితాలో లంబాడీలు 1976లో రాజ్యాంగబద్ధంగా పొందుపరిచిన రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని ఇటువంటి తరుణంలో రెండు వర్గాల మధ్య విభేదాలు సృష్టించొద్దని షెడ్యూల్ తెగల కులాలు జాతులు అందరూ కలిసి ఐక్యంగా ఉండాలని విభేదాలు సృష్టించే వార్తలను నమ్మొద్దని గిరిజన ప్రజలకు సూచిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నం చేయాలని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే గిరిజన కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు మోహన్ నాయక్ బాబురావు నాయక్ లక్ష్మణ్ నాయక్ బిచ్చు నాయక్ కిషన్ నాయక్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఎరుకల అభివృద్ధికి నిధులు కేటాయించాలి



**తొర్రూరు , ఆగస్టు 30(జనం సాక్షి)** ఎరుకల అభివృద్ధికి పాలక మండలిని ఏర్పాటు చేసి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు నడిగడ్డ శ్రీనివాస్ ఎరుకల అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఆగస్టు15న స్వాతంత్ర్యం వస్తే ఆదివాసి ఎరుకల ప్రజలకు మాత్రం ఆగస్టు 31న నిజమైన స్వాతంత్రం వచ్చిందన్నారు.2023లో జీవో ఎంఎస్ నెంబర్ 5 ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ ప్రకటించిన ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమిస్తానని ప్రకటించి ఇంతవరకు నియమించలేదని అన్నారు.ఏకలవ్య చైర్మన్ పదవి ఎరుకల హక్కుల పోరాట సమితి ఉద్యమ నాయకులకు ఇస్తే ఇటు ప్రభుత్వానికి అటు నిజమైన నిరుపేద ఎరుకల ప్రజలకు న్యాయం జరుగుతుందని,ఆదివాసి ఎరుకల ప్రజల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రంగాలలో ఎరుకలకు ప్రాధాన్యత కల్పించాలని,రాష్ట్రంలో సుమారు ఆదివాసి ఎరుకల కుటుంబాలు 50 వేలకు పైగా ఉన్నాయని, వారికి ఎలాంటి స్థిర ఆస్తులు లేక కులవృత్తిని కోల్పోయి పట్టణాలకు వలస వెళ్లి పాచి పనులు చేసుకుంటున్నారని,పేద ఎరుకలను గుర్తించి మూడు ఎకరాల వ్యవసాయ సాగుభూమి ఇవ్వాలని,2వ విడతలో ఇందిరమ్మ ఇల్లు రాజకీయాలకతీతంగా నిర్మించి ఆదుకోవాలన్నారు. ఎరుకల నిరుద్యోగ యువతకు బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా 20 లక్షల రూపాయలు తగ్గకుండా లోన్ మంజూరు చేసి అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు నడిగడ్డ సంపత్ ఎరుకల, పట్టణ అధ్యక్షుడు నడిగడ్డ సదానందం ఎరుకల, నాయకులు నడిగడ్డ సందీప్ ఎరుకల, నడిగడ్డ మధు ఎరుకల, నడిగడ్డ సురేష్, నడిగడ్డ యాకయ్య, సోమయ్య, నడిగడ్డ సాయి, అంజి, అంగడి దేవేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దయాకర్ ను కలిసిన కాంగ్రెస్ యువ నాయకులు

**బచ్చన్నపేట ఆగస్టు 31 ( జనం సాక్షి ):**మొట్టమొదటి సారి చట్టసభల్లో అడుగు పెట్టిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎడ్ల భాస్కర్. బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చెవుల రాజేష్. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా చట్టసభలు అడుగుపెడుతున్న ప్రజా గొంతుక దయాకర్ అన్న ప్రజా సమస్యలపై అనునిత్యం పరిశోధన చేస్తూ ముందు ముందు ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరారు

## రాత్రి వేళలో తాటికొండ నుండి కొత్తపెల్లికి అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టి

### పట్టించుకోని సంబంధిత అధికారులు

### టిప్పర్లు నడవడంతో రోడ్డంతా గుంతల మయం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 31 ( జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండ గ్రామం నుండి కొత్తపల్లి గ్రామంలో గల ఓ ప్రైవేటు భూమికి ఎలాంటి పర్మిషన్ లేకుండా టిప్పర్లలో రాత్రి వేళలో అక్రమంగ ఎర్ర మట్టి తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు అను మానం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా తాటి కొండ నుండి కొత్త పెల్లిలోని ఓ ప్రైవేటు వ్యక్తి భూమిలో కి ఎర్ర మట్టిని రాత్రి 10 నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు టిప్పర్లలో ఎర్రమట్టి తరలించడంతో రోడ్డంతా గుంతలమయమై వాహనదా రులు, ప్రయా ణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మొదట్లో కొందరు నాయకులు టిప్పర్లను అడ్డుకున్నప్పటికీ ఏం జరిగిందో ఏమో కానీ అడ్డుకున్న వారే మట్టి తరలించే వారికి సహకరించడం జరుగుతుందని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా మట్టిని తరలించవద్దని నిబంధనలు ఉన్నప్ప టికీ కొందరు రాజకీయ నాయకులు అండదండలతో మట్టిని తరలిస్తు న్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. రోజు రాత్రివేళలో టిప్పర్లు నడుస్తున్నప్పటికీ అధికారు లను సంప్రదించగా మాకు టిప్పర్లు ఎక్కడా కనబడ దం లేదని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిప్పర్లే నడవకపోతే కొత్తపెల్లి గ్రామానికి పక్కనే ఉన్న భూమిలో రెండు ఎకరాల మేర ఎర్ర మట్టి ఎలాపోస్తున్నారని, ఆ మట్టిని ఎక్కడినుంచి తీసుకువ స్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి ఎర్రమట్టిని తరలించేవారి పైచట్టరీత్యా చర్యలు తీసుకొని, అక్రమంగా రాత్రివేళలో ఎర్రమట్టిని తరలిస్తున్న టిప్పర్ల ను సీజ్ చేయాలని, వారికి సహక రిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలి



**మరిపెడ ఆగస్టు 31 (జనంసాక్షి)** సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ పీఆర్టీ యూటీఎస్ రాష్ట్ర సంఘ పక్షాన నిర్వహిస్తున్న మహాధర్నాకు మండలం నుండి ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పి ఆర్ టి మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రమేష్ రెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వర్తింప చేయా లని పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రభుత్వం, ఉన్నత విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశామని అన్నారు.సీపీఎస్ అంతం పీఆర్టీయూటీఎస్ పంతం అనే నినాదంతో 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ,ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని రేపు చలో హైదరాబాద్ ఇందిరా పార్కువార్ వద్ద మహాధర్నాకు మరిపెడ మండలం నుండి ఉపాధ్యా యులను అధిక సంఖ్యలో తరలించడానికి మరిపెడ మండల శాఖ పక్షాన బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రేపు ఉదయం 6:30 గంటలకు స్థానిక మరిపెడ మండల విద్యా వనరుల కేంద్రం నుండి బస్సు ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,ఎ.ఐ.యఫ్.టి.ఓ సెక్రెటరీ జనరల్ సి.యల్.రోజ్ విచ్చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో పీఆర్టీయు బాధ్యులు దోమల కుమార్,దత్త ప్రసాద్, యాకయ్య ,గండి కరుణాకర్,గుగ్గం వెంకన్న, వేముల శ్రీను,వెల్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి సన్మానం



**భీమదేవరపల్లి: ఆగస్టు 31 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి, వారికి తగిన గౌరవం, గుర్తింపు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప పేర్కొన్నారు.ఆదివారం భీమదేవ రపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామంలో మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావడానికి పురుషులతో పాటు మహిళలు కూడా సమానంగా కష్టపడ్డారని గుర్తు చేశారు.మహిళల శక్తి, త్యాగం,కష్టపడి పనిచేసే తత్వమే ఈ రోజు కాంగ్రెస్ పార్టీని బలపరిచింది. రాబోయే రోజుల్లో మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం ఖాయం .ముఖ్యమంత్రి పొన్నం ప్రభాకర్ సహకా రంతో ఎక్కువ స్థానాల్లో మహిళలకు అవకాశాలు వస్తాయని నమ్మకంగా చెప్పగలము అని స్వరూప అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఏర్పడిన ఎల్కతుర్తి మార్కెట్ కమిటీకి వైస్ చైర్మన్‌గా ముత్తారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొక్కల స్రవంతి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్రవంతి గారు ఎప్పటికప్పుడు పార్టీ కోసం కృషి చేస్తూ, ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకురాలని ఆమె కొని యాడారు.మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బొక్కల స్రవంతిని ఘనంగా సన్మానిం చారు. పూలదండలు వేసి, శాలువా కప్పి సన్మానం చేయ గా,అక్కడి మహిళా నాయకులు అభినందనలు తెలిపారు .తదు పరి స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసి స్థానాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ, అవకాశం కల్పిస్తే తప్పకుండా విజయం సాధించి చూపిస్తాం అని మహిళా కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో గాదపాక శారద, రొంటాల అన్నపూర్ణ, సుహాసిని, విజయ, కళావతి తదితర మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొని, బొక్కల స్రవంతికి అభినందనలు తెలిపారు.

## పాత పెన్షన్ సాధనే ధ్యేయంగా ఇందిరాపార్కులో జరిగే మహాదార్నకు తరలిరండి



**గూడూరు,ఆగస్టు31(జనంసాక్షి):** కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం సెప్టెంబర్1న ,అమల్లోకి వచ్చిన విద్రోహ దినమని ఈ సందర్భంగా,పాత పెన్షన్ పెన్షన్ సాదనే ద్యేయంగా నేడే పిఆర్టియు(టిఎస్)రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరపార్క్ లో నిర్వహించే మహాదార్నకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ మండల అధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు పిలుపుని చ్చారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ విధానం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతు న్నారని,తక్కువ సర్వీస్ తో రిటైర్డ్ అయిన ఉద్యోగులు,రిటైర్మెంట్ పెన్షన్ లేనందువల్ల అప్పటి వరకు జీతంతో కుటుంబాలను పోషించిన,వారిని కుటుంబ సభ్యులు భారంగా భావిస్తుండడం చాలా బాధాకరమని,ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనాలు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టి,ఉద్యోగుల జీవితాన్ని స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులతో ముడి పెట్టి, ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతర జీవితాన్ని ఒడిదుడుకులకు గురి చేయడం ఎంతో బాధాకరం.ఇటువంటి స్టాక్ మార్కెట్ ఆధారిత కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి, ఎన్నికల్లో భాగంగా పాత పెన్షన్ పునరుద్ధరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని అమలు పరచాలని కోరారు.సిపిఎస్ విధానం వలన ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి 30 సంవత్సరాల పాటు సేవలందించి,ఒక దశలో దుర్భర జీవితాలను గడుపుతుండడం అత్యంత ఆందోళనకర విషయమని, తక్షణమే పాత పెన్షన్ పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు.పిఆర్టియు(టిఎస్) ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో ఉద్యోగులంత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు లక్షపతి, చింత బాలయ్య,పోనుక విజయ్,నీలం రమేష్, మనుగొండ రమేష్,తోగరు కమలాకర్ రెడ్డి,ఊక లక్ష్మయ్య, మనోహర్ జిల్లా,మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు

### బీజేపీ మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు



**గూడూరు,ఆగస్టు31(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్డుపై శనివారం మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలసి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ ప్రధాని అని చూడకుండా వారి అమ్మను రాహుల్ గాంధీ అసభ్య పదజాలంతో మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.రాహుల్ గాంధీ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న,ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు మల్లయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ సోము నాయక్, మండల ప్రధాన కార్యదర్శి నల్గొండ అనిల్, ఉపాధ్యక్షులు బద్రు నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షులు చెల్పూరి రాజు,శివరాత్రి రాజు,పడాల నాగరాజు ,బత్తుల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## మంగళపల్లి హుస్సేన్‌కు డాక్టరేట్ రావడం ఎంతో గర్వకారణం



**పెద్దవంగరబీఆగస్టు 31బీ(జనం సాక్షి)** నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ కు డాక్టరేట్ రావడం ఎంతో గర్వకారణం అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాదులో నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ అక్రిడేషన్ అమెరికా, మరియు ఏషియన్ వేదిక్ కల్చరల్ రీసెర్చ్ ట్రైనింగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫిరోజ్ థామస్ డాక్టర్ లయన్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, ఫిలిం యాక్టర్ ఘర్షణ శ్రీనివాస్, వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్. డాక్టర్ మల్లం రమేష్, స్ఫూర్తి సొసైటీ సర్వీస్ ఇండియా అడ్వైజర్ గుండూరి చేన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా కోఆర్డినేటర్ ఆకుల మంజుల చేతుల మీదుగా జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ గౌరవ డాక్టరేట్ అందుకోవడం జరిగిందని అన్నారు. సందర్భంగా పెద్దవంగర మండల చైర్మన్ మాట్లాడుతూ,గత కొద్ది సంవత్సరాలుగా జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో నిస్వార్ధంగా సామాజిక సేవ చేస్తూ, సమాజంలో జరుగుతున్న అంతరాలు, వివక్షత, స్త్రీలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అన్యాలు, అక్రమాలపై నిరంతరం పోరాటం చేయడము, ఎంతోమందికి ఉత్తేజాన్ని, ధైర్యాన్నిస్తూ, విద్యార్థుల మరియు ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ చేస్తున్నందుకుగాను మంగళంపల్లి హుస్సేన్ కు గౌరవ డాక్టరేట్ దక్కడం ఎంతో అభినందనీయమని , దానితో జాతీయ మానవ హక్కుల సంఘానికి మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు, జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులందరి కృషి వల్లనే గౌరవం దక్కిందని అన్నారు.

## సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం

### ఉద్యోగులు నిరసన ను విజయవంతం చేయాలి

### టి టి యు ములుగు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్



**ములుగు ప్రతినిధి,ఆగస్టు 31(జనంసాక్షి).** తెలంగాణ ఎంప్లాయ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినం గా పాటిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేపట్టాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్ అన్నారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ఉద్యోగ వర్గం అంతా సమిష్టిగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకై రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారం కానందున వాటి పరిష్కారానికి పోరాడేందుకు ఉద్యోగ జేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పాత పెన్షన్ సాధన సభను విజయవంతం చేయాలని దీనికి అనుగుణంగా ములుగు జిల్లా ఉద్యోగ జేఏసీ అన్ని భాగస్వామ్య సంఘాలు పాల్గొని మన యొక్క సమస్యలు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా పాత పెన్షన్ విధానాన్ని సాధించే విధంగా మనం ఉద్యమించాలని వారన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం అనంతరం హైదరాబాదులో జరుగు పాత పెన్షన్ సాధన సభ లో పాల్గొనాలని వారు కోరారు. సెప్టెంబర్ 1వ తేదీన జరగబోయే పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల ఉద్యోగస్తులు పాల్గొని చేయాలని సర్వర్ అహ్మద్ పిలుపునిచ్చారు.

## పోలీసులకు ఫిర్యాదు




**కానపు ఆగస్టు 31 (జనం సాక్షి)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై చట్టపరిమైన చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్ కు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మహేందర్, మండల శాఖ అధ్యక్షుడు ఉపేం దర్, పట్టణ శాఖ అధ్యక్షుడు కీర్తి మనోజ్ కుమార్ లతో పాటు నాయకులు నాయిని సంతోష్, గిరి, స్వామి, అనిల్ రావు, ఎనిగందుల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ మార్ట్ ఆధ్వర్యంలో గ్రిల్స్ ఏర్పాటు



**ఖానాపూర్ ఆగస్టు 31 (జనం సాక్షి)** బాదనకుర్తి వంతెన పై గత కొంతకాలంగా పడిపోయి ఉన్న సైడ్ వాల్ స్థానంలో స్థానిక డి.ఎస్.మార్ట్ వారి ఆధ్వంర్యంలో గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ సందంర్భంగా డి.ఎస్.మార్ట్ నిర్వాహకులు ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో గోదావరి సందర్శిం చేందుకు వెళ్లిన వారి బృందానికి ప్రమాదకరంగా కనిపించిన ఈ తొలగిపోయిన వాల్ పై దృష్టి సారించి సుమారు 23 ఫీట్ల పొడవున డి.ఎస్.మార్ట్ యాజమాన్యం డబ్బులు వెచ్చించి గ్రిల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ఈ తొలగిపోయిన వాల్ స్థానంలో గ్రిల్స్ ఏర్పాటుచేసిన డి.ఎస్.మార్ట్ నిర్వాహకులు గాండ్ల శ్రీనివాస్, ఆమెడ దేవేందర్, నరాల దాస్, శ్రీధర్, వినేష్ లను పలువురు అభినందించారు.

## “మన్ కి భాత్” కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

**కడెం: ఆగస్ట్ 31(జనం సాక్షి)** కడెం మండల కేంద్రంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కార్యకర్తలతో కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనేక రంగాల్లో భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లినఘనత మోడీ గారికి మాత్రమే దక్కుతుందన్నారు. ఈరోజు ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసే విధంగా నరేంద్ర మోడీ పాలన ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాపర్తి శీను, పూస శ్రీరామ్, ములికి కృష్ణ, సకినాల ప్రవీణ్, కర్ణాటక భీమన్న, గట్ల నల్లగొండ, రమేష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న ములుగులో కృతజ్ఞత సన్మాన సభ



**ములుగు ప్రతినిధి,ఆగస్టు 31(జనంసాక్షి).** ఈనెల 10వ తేదీన ఎస్సీ ఉప కులాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో సీతక్కకు ఘన సన్మానం చేయనున్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఎస్సీ ఉప కులాలు చిందు,డెక్కలి మాస్టింగ్ బేడ, బుడగ జంగం, మిత్రులయోర్, గోసంగి మొదలగు ఉప కులాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్యా ఉద్యోగ సంక్షేమ రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎస్సీల ఉప వర్గీకరణ చేయటం జరిగింది. అందులో భాగంగా కమిటీ సభ్యురాలైన గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్కకు ములుగు లో ఉప కులాల ఆధ్వర్యంలో సన్మానం జరుగును. ములుగు లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఉపకులాల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో కృతజ్ఞత సన్మాన సభ కన్వీనర్ గడ్డం వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లు కుమారస్వామి, బుడగ జంగం, గోసంగి రమేష్, మాస్టిన్ రమేష్, కర్ణ కంటి గోపాల్, దక్కలి వెంకటాద్రి, నిత్తులయోర్ గడ్డం రమేష్, గడ్డం పున్నం చందర్ లు తెలియజేశారు. ఈ సభను విజయవంతం చేయాలని అన్ని ఉపకులాల కు విజ్ఞప్తి చేశారు.